

గద్దర్ మృతికి సిపిఎం సంతాపం

ప్రజాశక్తి-కాకినాడ

ప్రముఖ ప్రజా గాయకుడు గద్దర్ మతి పట్ల సిపిఎం కాకినాడ జిల్లా కమిటీ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గద్దర్ తన కళలతో ప్రజలను చైతన్య పరచడానికి కషి చేశారని, అనేక దశాబ్దాల పాటు యువతను ఉర్రూతలూగించారని అన్నారు. జానపద కళారూపాలకు విప్లవ సాహిత్యాన్ని జోడించి ప్రజా సంస్కతికి పట్టం కట్టారని, సామాజిక మార్పు కోసం తపన పడ్డారని, ఇందుకోసం నిర్బంధాన్ని అనుభవించారని తెలిపారు. వారి మతి అభ్యుదయ సాహిత్య లోకానికి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని రాజశేఖర్ అన్నారు.

అసైన్డ్ చట్టం ఆర్డినెన్స్ వెంటనే రద్దు చేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు సుబ్బారావు

ప్రజాశక్తి - తాళ్లరేవు

అసైన్డ్ భూములను అమ్ముకొనవచ్చు అనే ఆర్డినెన్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కాకినాడ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు టేకుమూడి ఈశ్వరరావు అధ్యక్షతన తాళ్ళరేవు ప్రజా సంఘాల భవనంలో ఆదివారం నిర్వహించారురు. ఈ సమావేశంలో కార్యక్రమాల రిపోర్టును సంఘం జిల్లా కార్యదర్శి కెఎస్.శ్రీనివాస్ ప్రవేశపెట్టారు. దీనిపై సభ్యులు చర్చించారు. అనంతరం ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు మాట్లాడారు. రాష్ట్రంలో గతంలో ప్రభుత్వాలు దళితులకు, బలహీనవర్గాల ప్రజలకు ఇచ్చిన అసైన్డ్ భూముల్లో వేలాది ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయన్నారు. వైఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా సంఘం పోరాట ఫలితంగా 9/77 అసైన్డ్ చట్ట ప్రకారం కొన్ని భూములను తిరిగి పేదలకు ఇచ్చారని తెలిపారు. అసైన్డ్ భూములు అమ్మకూడదు, కొనకూడదు అనే చట్టం ఉన్నప్పుడే వేలాది ఎకరాలు అన్యాక్రాంతమైతే ఇప్పుడు రాజశేఖర్ రెడ్డి కుమారుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి అసైన్డ్ చట్టాన్ని సవరించి 20 సంవత్సరాలు దాటిన భూములను అమ్ముకొనవచ్చని, చట్ట సవరణ చేసి రాష్ట్ర గవర్నర్ ద్వారా ప్రజాస్వామ్య విరుద్ధంగా ఆర్డినెన్స్ తెచ్చారన్నారు. ఇదే అమలు జరిగితే దళితులు, బలహీన వర్గాల ప్రజల వద్ద సెంటు భూమి కూడా మిగలదని ఇది చాలా అన్యాయం అని, వెంటనే ఈ ఆర్డినెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కూరాకుల సింహాచలం, దుప్పి అదష్టదీపుడు, చొల్లంగి వెంకటలక్ష్మి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న దడాల సుబ్బారావు

అసైన్డ్ భూములపై ఆర్డినెన్స్‌పై సిపిఎం ఖండన

కాకినాడ : భూమి లేని గ్రామీణ పేదలు, దళితుల అభ్యున్నతి, ఆత్మగౌరవం, జీవనోపాధి కోసం ఇచ్చిన అసైన్డ్ భూములను అమ్ముకోవచ్చని ప్రభుత్వమే ఆర్డినెన్స్ తీసుకురావడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు సిపిఎం జిల్లా కన్వీనర్ రాజశేఖర్ పత్రిక ప్రకటన విడుదల చేశారు. అసైన్డ్ చట్ట సవరణపై అన్ని రాజకీయ, వ్యవసాయ కార్మిక, దళిత సంఘాలతో చర్చించిన తర్వాతనే ముందుకు వెళ్లాలని డిమాండ్ చేశారు. వెంటనే ఈ ఆర్డినెన్స్ ఉపసంహరించుకోవాలన్నారు. అన్యాక్రాంతమైన అసైన్డ్ భూముల వివరాలు గ్రామ సచివాలయంలో బహిరంగ పరచాలన్నారు. రానున్న నెల రోజుల్లోపు అసెంబ్లీ సమావేశాలు ఉండగా ఆగమేఘాలపై ఈ ఆర్డినెన్స్ తీసుకురావాల్సి వచ్చిందో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. అసైన్డ్ భూములను పెత్తందార్లకు కట్టబెట్టడానికే 9/77 చట్టాన్ని సవరించారన్నారు. మన రాష్ట్రంలో వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆందోళనల ఫలితంగా సుమారు 32 లక్షల ఎకరాల భూమి పేదలకు పంపిణీ జరిగిందన్నారు. ఇందులో సుమారు 15 లక్షల ఎకరాలకు పైగా అన్యాక్రాంతమైనట్లు కోనేరు రంగారావు భూ కమిటీ చెప్పిందన్నారు. అనేక చోట్ల భూస్వాములు, పెత్తందారులు దళితులకు చెందిన అసైన్డ్ భూములను దౌర్జన్యంగా లాక్కున్నారన్నారు. ఈ చట్టం ఉండబట్టే ఆ భూములను పోరాడి లేదా న్యాయస్థానాలను ఆశ్రయించి తిరిగి పొందుతున్నారన్నారు. సవరించిన సెక్షన్ 3లో అసైన్డ్ భూమి మాస్టర్ ప్లాన్ ప్రక్కన వ్యవసాయేతర అవసరాల కోసం ఆక్రమించుకుంటే ఆ భూములకు మార్కెట్ రేట్ ప్రకారంగా అసైన్డ్‌దారులకు డబ్బు చెల్లించాలని సవరణ చేశారన్నారు. ఈ సవరణ ద్వారా ఇప్పటికే అన్యాక్రాంతమైన భూములను రాజమార్గంలో కొట్టేయడానికి భూస్వాములకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. భూములు అమ్ముకోమని ప్రొత్సహించడం అభివృద్ధి నిరోధక చర్య అని తప్పుబట్టారు. ప్రభుత్వం తెచ్చిన సవరణ, అసైన్డ్ భూముల హక్కుదారుల కంటే, అక్రమంగా, దౌర్జన్యంగా అనుభవిస్తున్న భూస్వాములకు మేలు చేస్తుందన్నారు. వెంటనే ఈ ఆర్డినెన్స్‌ను ఉపసంహరించాలన్నారు.

ఉద్యోగుల సంక్షేమానికి కృషి : మంత్రి వేణు

ప్రజాశక్తి-కాకినాడ


ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని అందుకు అనుగుణంగా అనేక కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతోందని బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకష్ణ పేర్కొన్నారు. ఆదివారం కాకినాడ ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన కాకినాడ జిల్లా, కాకినాడ నగర బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి వేణుగోపాలకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తాననన్నారు. అనంతరం మంత్రి వేణు సమక్షంలో జిల్లా, నగర కార్యవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. అంతకుముందు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు గుత్తుల వీరబ్రహ్మం, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు సిహెచ్.నాగేశ్వరరావు, కాకినాడ జిల్లా అధ్యక్షుడు రామానుజన్ శ్రీనివాస్ రావు, డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు గుబ్బల మురళీకష్ణ మాట్లాడారు. తొలుత మహాత్మా జ్యోతిరావు పూలే, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా కమిటీ గౌరవ సలహాదారుడు దొమ్మేటి సుధాకర్, ప్రధాన కార్యదర్శి గంటి రాధాకృష్ణ, కోశాధికారి వాసంశెట్టి కామేశ్వరరావు, గౌరవాధ్యక్షుడు చిందాడ ప్రదీప్ కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు పంపన సూర్య ప్రకాష్ రావు, నగర కమిటీ గౌరవ సలహాదారుడు మల్లాడి రామ్ గోపాల్ వర్మ, అధ్యక్షుడు చోడే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సంగాడి రాజసింహ వర్మ, కోశాధికారి ములంపాక శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు రాపర్తి శ్రీనివాసరావు, ఎల్లబోయిన మురళి, గౌరవ అధ్యక్షుడు వాసంశెట్టి మహేష్, పిపిలు పితాని శ్రీనివాసరావు, పిల్లి దుర్గా ప్రసాద్ మహిళా నాయకురాలు దుర్గారాణి, మణిమాల తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉద్యోగ సంఘ నాయకులు హాజరయ్యారు.


నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మంత్రి వేణు

సిఎం పర్యటనా ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ఈ నెలాఖరున ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సిఎం ప్రోగామ్ కో ఆర్డినేటర్, ఎంఎల్‌సి తలశిల రఘురాం, జెసి ఎస్.ఇలాక్కియ ఆదివారం పరిశీలించారు. ఎపీ స్టేట్ హౌసింగు కార్పోరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో రఘురామ్ పర్యటించారు. తొలుత పెద్దాపురం రోడ్డులోని హెలిప్యాడ్‌ను పరిశీలించారు. అనంతరం జి.రాగంపేట రోడ్డులో జగనన్న కాలనీలో గృహాలను, మౌలిక వసతులను, ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసే సభా వేదికలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒలు ఎన్‌విపి.సత్యనారాయణ, జె.సీతారామారావు, పెద్దాపురం డిఎస్‌పి లతాకుమారి, హౌసింగ్ పీడీ సుధాకర్ పట్నాయక్ సిఐ కె.దుర్గాప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఆవాల లక్ష్మీనారాయణ, వైసిపి కౌన్సిలర్‌లు సేపేని సురేష్, పాగా సురేష్ కుమార్, పలు శాఖల అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.


ఇళ్ల లే ఔట్‌ను పరిశీలిస్తున్న తలశిల

అణ్వస్త్రాలు కాదు.. అన్నవస్త్రాలు కావాలి

ప్రజాశక్తి-కాకినాడ

ప్రపంచ దేశాల్లో ప్రతి ఒక్కరూ శాంతియుతంగా జీవిస్తూ ఒకరి భావాలను మరొకరు గౌరవిస్తూ యుద్ధ వాతావరణం లేని సమాజాన్ని నిర్మించాలని జిల్లా సైన్స్ అధికారి ఎం.ఎ.శ్రీనివాస వినీల్ పిలుపునిచ్చారు. స్థానిక ఎంఎస్ఎన్ చారిటీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో ఎపి శాస్త్ర సాంకేతిక మండలి, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆదివారం హిరోషిమా డే సందర్భంగా క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లాలో 32 పాఠశాల నుంచి 136 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి ఎం.శ్రీనివాస వినీల్ మాట్లాడారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రగతి సాధించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు ఎంఎస్.సుబ్రమణ్యం, బాలవేదిక కన్వీనర్ నోరి బలరామకష్ణ, అంబేద్కర్ కోనసీమ జిల్లా సైన్స్ అధికారి జివిఎస్ సుబ్రమణ్యం, రిసోర్స్ పర్సన్ కెవిఎస్ ప్రసాద్, జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా అకడమిక్ కో ఆర్డినేటర్ కె.వెంకటరావు మాట్లాడారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, జెవివి నాయకులు బివివి.సత్యనారాయణ పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రతినిధులు

ఐలు మహాసభల జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-కాకినాడ

ఆగస్టు 12 ,13 తేదీల్లో గుంటూరులో జరగనున్న ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ యూనియన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ మెడపాటి ధర్మారెడ్డి, గుదిమెళ్ళ భాస్కరాచార్యులు న్యాయవాదులకు పిలుపునిచ్చారు. సందర్భంగా ఆదివారం వారు ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో రాష్ట్రంలో న్యాయవాదులపై దాడులు పెరుగుతున్న దాడులు నేపథ్యంలో తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో న్యాయవాదుల రక్షణకు బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఐలు రాష్ట్ర మహాసభల సందర్భంగా న్యాయవాదుల రక్షణకు నమూనా చట్టాన్ని ఐలు రుపొందిస్తుందన్నారు. ఐలు రాష్ట్ర మహాసభలు గత కార్యక్రమాలను సమీక్షించుకుని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకునేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా అన్ని బార్ అసోసియేషన్ నుండి న్యాయవాదులు హాజరైనట్లు తెలిపారు. న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు.

డిగ్రీ అడ్మిషన్లు ఆఫ్ లైన్‌లోనూ తీసుకోవాలి

ప్రజాశక్తి-కాకినాడ

డిగ్రీ అడ్మిషన్లు ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లో కూడా తీసుకోవాలని కోరుతూ కాకినాడ పిఆర్ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ తిరుపారుణ్యంకు ఎస్ఎఫ్ఐ నాయకులు ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాలు వచ్చి మూడు నెలలు అవుతున్నా రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ ప్రక్రియ చాలా ఆలస్యంగా జరుగుతుందన్నారు. విద్యార్థులకు అవగాహన లేకపోవడంతో ఆన్‌లైన్ అప్లికేషన్ పెట్టుకోవడంలో గత సంవత్సరం నుంచి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సంజయ్, సాహిత్, వాసు, అభిషేక్, శివ, ఉమాశంకర్, తేజ, ఆదర్శ, రోహిత్ పాల్గొన్నారు.

అవయవదానంతో ప్రాణదానం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

రోడ్డు ప్రమాదాలు తదితర కారణాలతో బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుంచి సేకరించిన అవయవాలను అవసరమైన వారికి అమర్చడం ద్వారా ప్రాణదాతలు అవుతారని డాక్టర్ సువర్ణ రాజు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో భారతీయ అవయవ దాన దినోత్సవం సందర్భంగా ఆదివారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి అవయవాలను దానం చేయడంపై నెలకొన్న అపోహలు తొలగించడానికి, అవయవాలను దానం చేయడానికి పౌరులను ప్రేరేపించడానికి గాను భారతీయ అవయవదాన దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. కాలేయం, మూత్రపిండాలు, పేగులు, ఊపిరితిత్తులు, గుండె, ప్రాంక్రియాసిస్ వంటి అవయవాలతో ఎనిమిది మంది ప్రాణాలను కాపాడవచ్చని చెప్పారు. ఇవి కాకుండా ఎముక, చర్మం, గుండె కవాటాలు, కార్నియా దానం చేయడం ద్వారా ఎంతో మంది జీవిత నాణ్యతను మెరుగుపరచవచ్చు కాబట్టి బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల అవయవాలను దానం చేసి పునీతులు కావాలని డాక్టర్ సువర్ణరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, గల్లా సుబ్బారావు, రాఘవరావు పాల్గొన్నారు.


జనాలు లేని వీడియో కాన్ఫరెన్స్

కుర్చీలు ఫుల్.. జనాలు నిల్..

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

అమత్ భారత్ పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా 502 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రణాళికల సిద్ధం చేసింది. అందులో భాగంగా కాకినాడ జిల్లా కాకినాడ స్టేషన్ అభివృద్ధి చేసేందుకు ప్రణాళికల సిద్ధం ఆదివారం ఇందుకు సంబంధించిన కార్యక్రమాన్ని ప్రధాని మోదీ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎంపీలు వంగా గీత, పిల్లి సుభాష్ చంద్రబోస్, తదితరులు హాజరవ్వగా వీరితో పాటు నాయకులు తప్ప మిగిలిన కాకినాడ ప్రజలు ఎవరూ హాజరవలేదు.

నేడు డయల్ యువర్ కమిషనర్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ఉదయం 9:30 గంటల నుంచి 10:30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చెప్పారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి సోమవారం ఉదయం 9:30 నుంచి 10:30 గంటల మధ్యలో ప్రజలు కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయం ఫోన్ నెంబర్ 08842357800 నెంబర్‌కు కాల్ చేసి సమస్యలు తెలియజేయవచ్చునన్నారు. ప్రజలు తమ దష్టికి తీసుకువచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ చెప్పారు. 10:30 నుంచి స్పందన కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందని తెలిపారు.

గద్దర్ మృతికి సంతాపం

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రజా గాయకుడు గద్దర్ మతికి ప్రజానాట్యమండలి పెద్దాపురం మండల కమిటీ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. యాసలపు సూర్యారావు భవనంలో ప్రజా నాట్య మండలి మండల కార్యదర్శి రొంగల వీర్రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ సంతాపం తెలిపారు. కేదారి నాగు, దారపు రెడ్డి సత్యనారాయణ, మంతెన సత్తిబాబు, దారపురెడ్డి కృష్ణ, మహాపాతిన రాంబాబు, బంగారు రాజు, కుంచే అచ్చారావు, అమృత, నమ్రత, నిహారిక, పూజిత, పెంటయ్య పాల్గొన్నారు.

సిఐ అప్పారావుకు పలువురి అభినందన

ప్రజాశక్తి-గండేపల్లి

విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరి అవార్డు అందుకున్న జగ్గంపేట సిఐ బి.సూర్య అప్పారావును గండేపల్లి ఎస్ఐ వై.గణేష్ కుమార్, సిబ్బంది, ప్రజాప్రతినిధులు అభినందించారు. ఏలూరు రేంజ్ డిఐజి జివిజి.అశోక్ కుమార్, ఎస్‌పి సతీష్ కుమార్ ద్వారా సిఐ అప్పారావు ఈ అవార్డు అందుకున్నారు. జడ్‌పిటిసి పరిమి బాబు, ఎంపిపి దొరబాబు, జాస్తి వసంత్ అభినందించారు.

నేడు క్రికెటర్ శ్రీకర్ భరత్ పర్యటన

ప్రజాశక్తి-కాకినాడ

అక్షయ పాత్ర ఫౌండేషన్ ఆహ్వానం మేరకు అంతర్జాతీయ క్రికెట్ క్రీడాకారుడు కోన శ్రీకర భరత్ సోమవారం కాకినాడలో పర్యటించనున్నారని ఫౌండేషన్ మేనేజర్ మహేష్ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం అక్షయ పాత్ర ఫౌండేషన్ వంటశాల సందర్శన, గాంధీ మునిసిపల్ హైస్కూల్ విద్యార్థులతో గల్లీ క్రికెట్ ఆడతారన్నారు.

వేట్లపాలెంలో హిమాచల్ ప్రదేశ్ బృందం పర్యటన

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

వేట్లపాలెంలో ఆదివారం హిమాచలప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ జీవనోపాదుల మిషన్ బృందం పర్యటించింది. డిఆర్‌డిఎ, స్త్రీ నిధి ద్వారా ఏర్పాటు చేసి నిర్వహిస్తున్న బోటిక్ కేంద్రం, దోస్తి టిఫిన్ సెంటర్, పాల డైరీ యూనిట్ల పని తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా హెచ్‌పిఎస్ఆర్ఎల్ఎం బృందం సిఇఒ అనిల్ శర్మ, స్టేట్ ప్రాజెక్టు మేనేజరు రాజత్ శర్మ, మిషన్ ఎగ్జిక్యూటీవ్ రిఘు మాల్టెలు వీటి పనితీరును పరిశీలించి పూర్తి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ బృందం తొలుత సామర్లకోట ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, మండల ఎపిఒం బి.ప్రశాంతి స్వాగతం పలికారు. తొలుత స్త్రీనిధి ద్వారా ఏర్పాటు చేసిన బొటిక్ సెంటర్ పనితీరు పరిశీలించారు. నిర్వాహకురాలు వంగా సుబ్బలక్ష్మి మాట్లాడుతూ 2020లో ఏర్పాటు చేసి ఈ బొటిక్ ద్వారా తాను మహిళలకు ఉపాధి కల్పనతోపాటు తాము ఆర్థిక లాభాలు పొందుతున్నట్లు చెప్పారు. రూ.20 లక్షల టర్నోవర్‌తో లాభసాటిగా నడపుతున్నామన్నారు. పాలకేంద్రం నిర్వాహకుడు మన్యం భవన్నారాయణ, పోతుల బుజ్జి నిర్వహిస్తున్న టిపిన్ సెంటర్‌లు పరిశీలించి హిమాచల్ బృందం సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, డిఆర్‌డిఎ డిపిఎంలు బి.వెంకటేశ్వరరావు, ఎ.కేశవ, స్త్రీనిధి ఎజిఎం వై.చిట్టిబాబు, ఎంపిఎం బి.ప్రశాంతి, యంగ్ ప్రొపెషనల్ సాయి తేజ, సిసిలు విష్ణు, శాంతకుమారి, రత్నం, పంచాయితీ విఒఎలు పాల్గొన్నారు.


హిమాచల్ ప్రదేశ్ బృందం

స్పైరోమీటర్ ద్వారా సత్వర వైద్య సేవలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఆస్మా రోగులకు స్పైరోమీటర్ ద్వారా సత్వర వైద్య సేవలు అందించేందుకు అవకాశాలు ఉన్నాయని రంగరాయ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నరసింహం, జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ హేమలతా దేవి పేర్కొన్నారు. కాకినాడ జిజిహెచ్ హాస్పిటల్ ప్రాంగణం వద్ద ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద సమకూర్చిన రూ.12 లక్షల విలువైన స్పైరోమీటర్ ఎక్విప్‌మెంట్‌ను డాక్టర్ నరసింహం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్మా వైద్య పరీక్షలకు ఈ అధునాతన పరికరం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. సత్వర ఫలితాలు పొంది వైద్య సేవలు మరింత సులభతరంగా ఉంటాయన్నారు. రంగరాయ, జిజిహెచ్‌లో ఈ పరికరం వినియోగించడం ఇదే తొలిసారి అన్నారు. నాడు-నేడు పథకంలో జిజిహెచ్‌కు నిధులు విడుదల చేసారని కొత్తగా నిర్మిస్తున్న భవనాలు త్వరలో అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరిండెంట్, టిబి వార్డ్ హెచ్ఒడి, డాక్టర్ విష్ణు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ చీఫ్ జనరల్ మేనేజర్ కోటేశ్వరరావు, అసిస్టెంట్ మేనేజర్ కిషోర్ పీజీలు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మరిడమ్మ ఆలయం వద్ద అన్నదానం

పెద్దాపురం : స్థానిక మరిడమ్మ అమ్మవారి జాతర ముగింపు సందర్భంగా ఆదివారం మరిడమ్మ అమ్మవారి కల్యాణ మండపంలో మహా అన్నదానం నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త డాక్టర్ చింతపల్లి బ్రహ్మాజీ, బొడ్డు ప్రకాష్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎసి సిహెచ్.రామ్మోహన్ రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్ కనకాల మహాలక్ష్మి, బైలపూడి సత్యనారాయణ, రమేష్, కామరాజు, ఆకుల మురళీకృష్ణ, వెంకట ప్రకాశం, చల్లా సత్యనారాయణ పాల్గొన్నారు.

న్యాయవాదుల ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ప్రత్తిపాడు కోర్ట్ బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదులు ఆదివారం ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టంశెట్టి పుల్లయ్య మాట్లాడుతూ న్యాయవాదులు కోర్టు హాల్ ఆవరణంలోనే కేసుల విషయంలోనే ప్రత్యర్థులని బయటకు వస్తే అందరూ స్నేహితులే అన్నారు. సీనియర్, జూనియర్ న్యాయవాదులనే భేదం లేకుండా అందరూ కేక్ కట్ చేసి కేరింతలు కొడుతూ ఆనందోత్సహాలతో నిర్వహించారు. కోర్టు సీనియర్ న్యాయవాది చల్లంకూరి రామకృష్ణ మాట్లాడుతూ ఇటీవల నూతన బార్ అసోసియేషన్ ఏర్పడినప్పటి నుండి న్యాయవాదుల మధ్య సమన్వయం మరింత పెరిగిందని, ఇది చాలా శుభ పరిణామం అని ప్రశంసించారు.


పత్తిపాడు బార్ రూములో ఫ్రెండ్షిప్ డే

యుటిఎఫ్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్


యుటిఎఫ్ పట్టణ శాఖ అధ్యక్షునిగా ఎం.వీరమణి, కార్యదర్శిగా ఎస్.రాజా ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక తోట గోపాలకృష్ణ హైస్కూల్లో ఎన్నిక కార్యక్రమాన్ని ఎన్నికల అధికారి వజ్రపు మహేష్, పర్యవేక్షణ అధికారిగా ఎస్.వీరబాబు నిర్వహించారు. కోశాధికారిగా కె.శ్రీనివాసు. సహాధ్యక్షునిగా సయ్యద్ సైపుల్ల, మహిళా సహాధ్యక్షురాలిగా ఎ.శైలజ, కార్యదర్శులుగా పి.కాశీ విశ్వనాథం, కె.జగదీశ్వరరావు, ఆర్.గణేష్, జె.ప్రవీణ, ఎన్.నిర్మల, డి.సూర్యనారాయణ, వై.గురుప్రకాశరావు, జిల్లా కౌన్సిలర్స్‌గా ఎం.నాగేశ్వరరావు, జి.బేబీ రాణి, కెఎస్.శేఖరం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

'వైసిపిలో దళారులదే రాజ్యం'

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

వైసిపి పిఠాపురం నియోజకవర్గంలో దళారులదే రాజ్యంగా ఉందని వైసిపి రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి, వైస్ ఎంపిపి మాదిరెడ్డి దొరబాబు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గంలో అధికార పార్టీ ఎంఎల్ఎ ఉన్నప్పటికీ బ్రోకర్లు చెప్పినట్టు ఆయన వినడంతో క్యాడర్ పూర్తిగా అసంతప్తిగా ఉందదన్నారు. ఎంఎల్ఎ వ్యక్తిగతంగా మంచివారైనప్పటికీ బ్రోకర్ల చెప్పు చేతల్లోకి పోయారన్నారు. పదవులను, నామినేటెడ్ పోస్టులను పార్టీ కోసం కష్టపడిన వారికి కాక బ్రోకర్ల ద్వారా ఎవరు ఎక్కువ ఇస్తే వారికే కేటాయించడం, చిన్న చిన్న ఉద్యోగాలకు కూడా డబ్బులు తీసుకొని పార్టీ కోసం కష్టపడిన వారికి ఇవ్వకుండా వేరే వారికి ఇవ్వడం వల్ల పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతోందన్నారు. పార్టీ పెట్టిన దగ్గర నుంచి కష్టపడిన వారికి ఏమాత్రం విలువ లేదన్నారు. కొమరగిరి, నాగులపల్లి, కొత్తపల్లి వంటి వైసిపి ఆధిక్యం కలిగిన గ్రామాల్లో పార్టీ కోసం కష్టపడిన వారిపై కక్షపూరిత చర్యలు చేపడుతన్నట్టు వాపోయారు.

కార్టూ'నిజం'



సాహితీ స్రవంతి పుస్తకావలోకనం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో ఆదివారం ప్రముఖ కవి, గజల్స్ రచయిత డాక్టర్ రెంటాల వేంకటేశ్వరరావు 'అట్లాస్ ష్రగ్డ్" అనువాద నవల, ఒకసారి ఆలోచిద్దామా వ్యాససంపుటిపై పరిచయసభ నిర్వమించారు. సభాధ్యక్షులు డాక్టర్ జోస్యుల కృష్ణబాబు మాట్లాడుతూ ఒకేవ్యక్తి కవి, రచయిత, వ్యాసకర్త, పరిశోధకుడు, అనువాదకుడు, మహావక్త, మంచి స్నేహితుడు కావటం ఒక అరుదైన విషయం అన్నారు. ఇన్నిగుణాలూ రూపుదిద్దుకున్న రెంటాల అరుదైన వ్యక్తి అన్నారు. ఒకసారి ఆలోచిద్దామా..? వ్యాససంపుటిని పల్లెపాలెం కవి మధునాపంతుల సత్యనారాయణ మూర్తి ఆవిష్కరించారు. అనంతరం అయాన్ రాండ్ ఇంగ్లీష్‌లో రాసిన డాక్టర్ రెంటాల తెలుగులోకి అనువదించిన అట్లాస్ ష్రగ్డ్ నవలపై జోస్యుల దీక్ష ప్రసంగించారు. అయిన్ రాండ్ ఆలోచనలను, ఆమె చెప్పదలచుకొన్న అంశాలను అక్షరం పొల్లు పోకుండా మూలపు హదయాన్ని పట్టుకొని ఆవిష్కరించారని విశ్లేషించారు. అవధానుల మణిబాబు రెంటాల రాసిన 'ఒకసారి ఆలోచిద్దామా?' వ్యాససంపుటిపై వివరించారు. సాహితీస్రవంతి రాష్ట్ర ఉపాధ్యక్షులు గనారా, మధునాపంతుల, డాక్టర్ కాళ్ళకూరి శైలజ, అద్దేపల్లి ప్రభు, ఇంద్రగంటి నరసింహమూర్తి, టివి.నరసింహారావు, మేడిశెట్టి శ్రీరాములు, విశ్వనాథరావు, సీతారామరాజు, గౌరినాయుడు, దుర్గాప్రసాద్, ఇందిర, ఇంద్రగంటి కె.శివ, సాయిసత్యనారాయణ, శిరీష, అద్దేపల్లి జ్యోతి, ఇందిర, పద్మజవాణి, పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు

కాలువలో యువకుడు గల్లంతు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

స్నేహితుల దినోత్సవం రోజు స్నేహితులతో ఆనందంగా గడిపాడు. సేహితుల కళ్ళముందే ఆ యువకుడు పాలువ నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన విషాద సంఘటన ఇది. అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి కొత్త కాలనీకి చెందిన చిత్రి ముఖేష్ కుమార్ (19) ఆదివారం స్నేహితులతో కలిసి ఎస్.యానం బీచ్‌కు వెళ్లారు. అక్కడ ఆటపాటలతో సముద్ర స్నానాలు చేశారు. ఇంటికి వెళుతూ వంటిపై ఉన్న ఇసుకను తొలగించుకునేందుకు బీచ్‌ను ఆనుకుని ఉన్న కట్టు కాలవలో స్నానాలకు దిగారు. సముద్రపు పోటు సమయం కావడంతో కాలువలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో ముఖేష్ కుమార్ నీటి ప్రవాహంలో కొట్టుకుపోయాడు. ఎస్ఐ జి.వెంకటేశ్వరరావు, పోలీసులు, గ్రామస్తులు, బంధువులు గాలింపు చర్యలు చేపట్టినా ముఖేష్ కుమార్ ఆచూకీ లభ్యం కాలేదు.

పాము కాటుతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మండపేట

పాము కాటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన స్థానిక విజయలక్ష్మి నగర్‌లో ఆదివారం చోటు చేసుకుంది. పట్టణ పోలీసులు తెలిపిన వివరాలివి. కపిలేశ్వరపురం మండలం కాలేరుకు అనిల్ కుమార్ (36) విజయలక్ష్మి నగర్‌లో వెదురుబొంగుల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం సాయంత్రం సమయంలో షెడ్డు దగ్గర పడుకుని ఉన్న అతను నోటి నుంచి నూగర్లకక్కుతూ దొర్లుతుంటే స్థానికులు 108 వాహనం ద్వారా పట్టణ ప్రభుత్వ తరలించారు. అక్కడినుంచి కాకినాడ తరలిస్తుండగా మార్గం మధ్యలో అతడు మృతి చెందాడు. పట్టణ ఎస్ఐ అశోక్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సంపద కన్నా స్నేహం గొప్పది

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

ప్రకతి మనకు ఇచ్చిన వరాల్లో స్నేహమే అన్నిటికన్నా విలువైందని డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్నేహితుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహం అనేది మానవ సంబంధాల యొక్క నిజమైన రూపం అన్నారు. జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా సహాయం చేయడానికి, ప్రోత్సహించడానికి, మార్గదర్శకం చేయడానికి స్నేహితులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని డాక్టర్ అడ్డాల తెలిపారు. న్యాయవాది యనమల రామం, అడబాల రత్న ప్రసాద్, రామకృష్ణంరాజు, శిరీష, ఎస్.శ్రీనగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సోదరీమణుల దినోత్సవం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో సోదరీమణుల దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మికవేత్త శిరీష మాట్లాడుతూ సోదరీమణులు పంచుకునే ప్రేమ, కరుణను వ్యాప్తి చేయడం కోసం ప్రతి ఏటా ఆగస్టు మొదటి ఆదివారం జాతీయ సోదరీమణుల దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. జీవితాంతం అత్యంత సన్నిహిత స్నేహితులు సోదరీమణులని అన్నారు. అక్క చెల్లెల అనుబంధంలో ఒకరికొకరు ఎప్పుడూ సంతోషంగా ఉండాలని కోరుకుంటారని అన్నారు. అవసరమైనప్పుడు నిస్సందేహంగా ఒకరికొకరు సహకరించుకుంటారని అన్నారు. వివాహమై ఎంత దూరంలో ఉన్నా కలిసిన ప్రతిసారి పండుగే అని ఉప్పొంగిపోతారని అన్నారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ సౌజన్యంతో సోదరీమణులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్.శ్రీనగేష్, అడబాల సత్యనారాయణ, రాఘవరావు పాల్గొన్నారు.

క్షమాగుణాన్ని పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

శాంతియుత జీవనానికి ప్రతి ఒక్కరు క్షమాగుణాన్ని అలవరచుకోవాలని గ్రంథాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ క్షమాగుణ దినోత్సవం పురస్కరించుకుని జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. క్షమాగుణం వల్ల మానవ సంబంధాలను పెంపొందించుకోవచ్చని సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రాఘవరావు, ఎస్.శ్రీనగేష్ తదితరులు పాల్గొన్నారు.

నాగేశ్వర రెడ్డి సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి - పెద్దాపురం

కాకినాడ జిల్లాలో పోస్టల్ సూపరింటెండెంట్‌గా దాసరి సూర్య నాగేశ్వరరెడ్డి చేసిన సేవలు అభినందనీయమని పలువురు ప్రశంసించారు. ఉద్యోగోన్నతిపై విశాఖ వెళుతున్న నాగేశ్వర రెడ్డిని ఆదివారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఎఎస్‌పి సిహెచ్.శ్రీనివాస్, ఆదినారాయణమూర్తి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా తపాలా శాఖలో ఆయన అందించిన సేవలు మరువలేనివన్నారు. ఉద్యోగుల పట్ల సమభావంతో వ్యవహరించారని చెప్పారు. ఈ సభలో చైతన్య అమ్మిరాజు, సురేంద్రనాథ్, స్వామీజీ, శంకర్, చింతా భద్రరావు, పొన్నాడ సత్య గంగాధర్, రామ్మూర్తి, నాగార్జున, సత్యనారాయణ, సిహెచ్.ఈశ్వరరావు, భూలోకం, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతకు అభినందనలు

ప్రజాశక్తి-అమలాపురం

పలువురికి 35సార్లు రక్తదానం చేసిన పట్టణానికి చెందిన వర్రే శేషు కి ఆదివారం చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఛాంబర్ అధ్యక్షులు కల్వకొలను తాతాజీ సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ గంధం విశ్వనాథం, మున్సిపల్ ప్రతిపక్షనేత యేడిద శ్రీను, సంఘ సేవకురాలు జల్లి సుజాత , జబర్దస్త్ బాబి, డి.యస్.కుమార్, ముత్యాల మణి, పాల్గొన్నారు.

కానూరులో మెడికల్ క్యాంపు

ప్రజాశక్తి - పెరవలి

కానూరులో ఆదివారం సాయిబాబా మందిరం తణుకు బ్యాంక్ కాలనీకి చెందిన సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో మెడికల్ క్యాంపు నిర్వహించారు. అధిక సంఖ్యలో రోగులు వచ్చి వైద్య సేవలు పొందారు. కార్యక్రమంలో తణుకు స్టార్ ఆసుపత్రికి చెందిన నేత్ర వైద్యులు డాక్టర్ హుస్సేన్ అహ్మద్, తణుకు చిల్డ్రన్ హాస్పిటల్ వైద్యులు నీలు మహేంద్ర తదితరులు వైద్య సేవలు అందించారు.

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

మత్స్యశాఖ జెడి పివి.సత్యనారాయణ



ముఖాముఖి

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

కాకినాడ జిల్లాలో సువిశాలమైన తీర ప్రాంతం ఉంది. ఇక్కడ రిజర్వాయర్లు, గోదావరి నదీపాయలు, ఇరిగేషన్ చెరువులు ఉన్నాయి. దాదాపు 2.50 లక్షల టన్నుల సముద్ర, మంచి నీటి, ఉప్పు నీటి చేపల ఉత్పత్తి జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న వనరుల రీత్యా సముద్ర చేప ఉత్పత్తుల్లో జిల్లా రెండవ స్థానం, బ్రాకిష్ వాటర్, మంచి నీటి రొయ్యల ఉత్పత్తిలో మొదటి స్థానంలో ఉన్నాము. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మత్స్యకార రంగం, మత్స్యకారుల అభివద్ధికి కృషి చేస్తున్నట్లు ఆ శాఖ జేడీ పివి.సత్యనారాయణ తెలిపారు.

వైఎస్ఆర్ మత్స్యకార భరోసా ఎంతమందికి అందజేస్తున్నారు..

మత్స్య సంపదను పరిరక్షించడంతో భాగంగా ఏటా ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు 61 రోజులు సముద్ర వేట నిషేధం అమలు చేస్తున్నాం. సముద్ర వేట నిషేధం సమయంలో ప్రతి మత్స్యకార కుటుంబానికీ రూ.10 వేల చొప్పున వేట నిషేద భతిని అందిస్తున్నాం. వైసిపి ప్రభుత్వ హయాంలో 2019-20 నుంచి 2023-24 వరకూ వేట నిషేదం కారణంగా బోటు యజమానులు 1,23,531 మంది లబ్ధిదారులకు రూ.123.531 కోట్లు వారి ఖాతాలకు జమ చేశాము. ఈ ఏడాది 24,147 మందికి రూ.24 కోట్ల 14లక్షల 70 వేలు జమ చేయడం జరిగింది.

మత్స్యకారులకు డీజిల్ సబ్సిడీ ఇస్తున్నారా..

ఎపిఎంఎస్ఆర్ యాక్ట్, ఎంఎస్ యాక్ట్ నిబంధనల మేరకు సముద్ర వేటలో పాల్గొనే నావలన్నింటిని రిజిస్టర్ చేస్తాము. ఎప్పటికప్పుడు కొత్త పడవలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం ఉంది. సముద్ర వేటకు వెళ్లే మర బోట్లకు డిజిల్ సబ్సిడీని, డెడికేటెడ్ పెట్రోల్ బంకులలో స్మార్ట్ కార్డ్‌ల ద్వారా డీజిల్ పట్టుకొనేటప్పుడు ముందస్తు సబ్సిడీ అందజేస్తున్నాం. మెకనైజ్డ్ బోటులకు నెలకు 3 వేల లీటర్ల డీజిల్ పైన, మోటరైజ్డ్ బోటులకు నెలకు 300 లీటర్లు పైన, ఒక్కొంటికి రూ.9 చొప్పున సబ్సిడీ ఇస్తున్నాం.

సబ్సిడీపై విద్యుత్ సరఫరా చేస్తున్నారా..

10 ఎకరాలలోపు ఉన్న ఆక్వా రైతులకు కరెంటు ఛార్జీలు యూనిట్‌కు రూ.1.50 పైసలు, పది ఎకరాల పైన ఉన్న రైతులకు రూ.3.85 పైసలు సబ్సిడీపై సరఫరా చేస్తున్నాము. కాకినాడ జిల్లాలో 7,224.21 హెక్టార్లలో మంచి నీటి, ఉప్పునీటి చెరువులలో ఆక్వా సాగు చేస్తున్న 6,537 మంది ఆక్వా రైతులకు ఈ లబ్ధి చేకూరుతుంది.

మత్స్యకార బీమా పథకం ఎలా అమలవుతోంది..

సముద్ర చేపల వేట, దాని అనుబంధ పనులపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న మత్స్యకారులకు చేయూత అందించేందుకు ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారులకు కుటుంబానికి రూ.10 లక్షలు ఆర్థిక సహాయం (రూ.5 లక్షలు బీమా, రూ.5 లక్షలు ఎక్స్ గ్రేషియా) ప్రభుత్వం అందిస్తోంది. 2019-20 నుంచి 2022-23 వరకు 18 మంది మత్స్యకార కుటుంబాలకు వైఎస్ఆర్ మత్స్యకార బీమా పథకం ద్వారా రూ.5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా మొత్తం రూ.90 లక్షలు మరణించిన మత్స్యకార కుటుంబాలకు అందజేశాము. 2023-24లో 3 ప్రతిపాదనలను మత్స్యశాఖ కమిషనర్‌కు పంపాము.

బిసిలకు 3 అసెంబ్లీ సీట్లు కేటాయించాలి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

కాకినాడ జిల్లాలో మూడు అసెంబ్లీ సీట్లను బిసిలకు కేటాయించాలని బిసి ప్రజా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వాసంశెట్టి రాజేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్ల కాలం పూర్తయినా ఇంతవరకు ఏర్పాటు చేసిన 56 కార్పొరేషన్లకు నిధులను కేటాయించలేదని ఆ కార్పొరేషన్ ద్వారా ఆయా కులాల అభివద్ధికి పదివేల కోట్లు ఇవ్వాలని సిఎం వైఎస్.జగన్‌ను కోరారు. రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి అధ్యక్షునిగా బిసిలకు కేటాయిస్తారని ఎదురుచూసిన వారికి నిరాశ ఎదురైందన్నారు. 2024లో జరగనున్న ఎన్నికల్లో బిసిలకు మూడు సీట్లు ఇవ్వాని పక్షంలో తామంతా ఏకమై ఆయా పార్టీలను ఓడించడానికి సిద్ధమవుతామన్నారు. ఈ సమావేశంలో బిసి నాయకులు వాసంశెట్టి వీరబాబు, పాలిక వెంకటరమణ, పాలిక రమణ, వాసంశెట్టి త్రిమూర్తులు, అనుసూరి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ద్వారానే సంక్షేమం, అభివృద్ధి

ప్రజాశక్తి - తాళ్లరేవు

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ద్వారానే సంక్షేమ అభివద్ధి రెండు కళ్లుగా రాష్ట్రం ముందడుగులో ఉంటుందని పలువురు పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. టిడిపి మహాశక్తి కార్యక్రమంలో భాగంగా జార్జి పేట పంచాయతీ ఎంఎల్‌కె నగర్‌లో ఆదివారం ప్రచారం చేశారు. కట్టా త్రిమూర్తులు, వాడ్రేవు వీరబాబు, టేకుమూడి లక్ష్మణరావు, ధూళిపూడి వెంకటరమణ, ఉంగరాల బూరిబాబు, పొన్నమండ రామలక్ష్మి, టేకుమూడి అనంతలక్ష్మి, దాసరి జగదీశ్వరి, దంగేటి సూరిబాబు, కోలా వీరబాబు, వస్కు రెడ్డి, పిల్లి సత్తిబాబు, జక్కల ప్రసాద్ బాబు, మోపూరి వెంకటేశ్వరరావు, ఎరికే వీరన్న, సుబ్బారావు పెదపాటి కామేశ్వరరావు పాల్గొన్నారు.

టిడిపి విజయమే లక్ష్యంగా పని చేయాలి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం లక్ష్యంగా ప్రతి కార్యకర్త, నాయకులు సమన్వయంతో కృషి చేయాలని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప పిలుపునిచ్చారు. ఆదివారం సామర్లకోట గాంధీబొమ్మ సెంటర్ వద్ద గల యార్లగడ్డ వెంకట సుబ్బారావు రైతు భవన్‌లో పెద్దాపురం నియోజకవర్గ స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో చినరాజప్ప మాట్లాడారు. పార్టీ అధినేత ఇచ్చిన మేనిపెస్టోపై పథకాలపై ప్రజల్లో విరివిగా అవగాహన కల్పించాలని, చంద్రబాబును సిఎం చెయ్యాలని, పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ నెల 8న చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాజా సూరిబాబు రాజు, పాలకుర్తి శ్రీనివాసాచార్యులు చౌదరి, కంటే జగదీష్‌మోహన్, అడబాల కుమారస్వామి, తోటకూర శ్రీనివాసు, కౌన్సిలర్ బలుసు వాసు, పాల్గొన్నారు.

ఈ రోడ్డుపై ప్రయాణం ఎలా..

ప్రజాశక్తి-ఏలేశ్వరం

అనునిత్యం రద్దీగా ఉండే ఏలేశ్వరం మండలం రమణయ్యపేట-జె.అన్నవరం రహదారి గత నాలుగు సంవత్సరాలుగా శిధిలావస్థకు చేరుకున్న పట్టించుకునే నాథుడే లేడని, ఈ రహదారిపై ప్రయాణం ఎలా సాధ్యమని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ రహదారిపై గల గుంతల్లో ఏదో వాహనం దిగబడటం, మరమ్మతుకు గుర్రై అడ్డంగా ఆగిపోవడంతో ఎప్పటికప్పుడు ట్రాఫిక్ జామ్ అయిపోవడం పరిపాటిగా మారింది. వై.రామవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాల ప్రజలు మైదాన ప్రాంతాలకు రావడానికి ఇది ఒక్కటే రహదారి కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురికావాల్సి వస్తుంది. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు, ఇంటర్వ్యూలకు హాజరయ్యే నిరుద్యోగులు, వైద్యం నిమిత్తం ఏలేశ్వరం ప్రత్తిపాడు కాకినాడ వెళ్లే రోగులు వాహనాలు సైతం నిలిచిపోయి సకాలంలో చేరలేని దుస్థితి నెలకొంది. ఈ రహదారి నిర్మాణాలు చేపట్టాలని ప్రజా సంఘాలు అనేకమార్లు విజ్ఞప్తులు, ఉద్యమాలు చేసిన పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఇప్పటికైనా రహదారి నిర్మాణాలు చేపట్టి ప్రమాదాలు, ఆలస్యం లేని ప్రయాణం జరిగేలా చర్యలు తీసుకోవలసిన బాధ్యత ఎంతైనా ఉంది.



దిగబడిపోయిన వాహనం

రెవెన్యూ సర్వీసెస్ అధ్యక్షునిగా పితాని

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కాకినాడ జిల్లా అధ్యక్షులుగా పితాని త్రినాథరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసోసియేషన్ జిల్లా కార్యవర్గ ఎన్నికలు కాకినాడ రెవిన్యూ అసోసియేషన్ భవనంలో ఆదివారం జరిగాయి. సహ అధ్యక్షుడుగా కె.చంద్రశేఖర రెడ్డి, ఉపాధ్యక్షులుగా జెవిఆర్.రమేష్, పి.సుబ్బారావు, కెఎస్‌వి.సుబ్బారావు, వి.భారతి, కార్యదర్శిగా జి.బాలసుబ్రహ్మణ్యం, కార్యనిర్వాహక కార్యదర్శి పివి.సీతాపతిరావు, క్రీడా సాంస్కృతిక కార్యదర్శి ఎం.శివకుమార్ నాయుడు, సహ కార్యదర్శులుగా ఎస్.పోతురాజు, వి.వెంకటేశ్వరరావు, కె.మనోహర్, వి.గోపి, కోశాధికారిగా ఎస్.రామమోహన్, కార్యవర్గ సభ్యులుగా పి.సత్య శ్రీకాంత్, వై.యమునా సత్య నగినా దేవీ, ఎ.రామకృష్ణ ఎన్నికయ్యారు. ౦టప్ : నూతనంగా ఎన్నికైన సభ్యులు

నేడు యథావిధిగా స్పందన

ప్రజాశక్తి-కాకినాడ

జగనన్నకు చెబుదాం జిల్లా స్థాయి స్పందన ప్రజా విజ్ఞాపనల స్వీకార కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టరేట్ స్పందన హాల్లో 9.30 గంటల నుంచి జరుగుతుందని జిల్లా కలెక్టరు డాక్టర్ కృతికాశుక్లా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు, జిల్లా అధికారులు ఈ విషయాన్ని గమనించాలని కలెక్టర్ సూచించారు. డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం ఆగస్టు 8న మంగళవారం ఉదయం 10.30 గంటల నుంచి 11.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ సమస్యలను టోల్ ఫ్రీ నెంబర్ 18004253077కు ఫోన్ చేసి జిల్లా కలెక్టర్‌కు తెలియజేయవచ్చని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అందరూ రక్తదానం చేయాలి

ప్రజాశక్తి- కాకినాడ కార్పొరేషన్

రక్తదానం చేయాల్సిన ఆవశ్యకత జీవితంలో ప్రతి ఒక్కరికి ఉందని, ఒక ప్రాణాన్ని బ్రతికించాలన్న ఆలోచన ప్రతి ఒకరికి ఉండాలని పద్మశ్రీ డాక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. కాకినాడ సూర్యకళ మందిరంలో శ్రీ శివసేన ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని సతీష్ అధ్యక్షత వహించగా సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు పాల్గొన్నారు. సుమారు 300 మందికి పైగా ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం డాక్టర్ చంద్రశేఖర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపాలన్న ఆలోచన ప్రతి ఒకరు గ్రహించాలన్నారు.

తల్లిపాల ద్వారానే శిశు సమగ్ర అభివృద్ధి

ప్రజాశక్తి - తాళ్లరేవు

తల్లి పాల ద్వారానే శిశు సమగ్ర అబివృద్ధి జరుగుతుందని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు త్రిపర్ణ ఆదిలక్ష్మి అన్నారు. పెదవలసలలో ఆదివారం గాడిమొగ సెక్టార్ తల్లిపాల వారోత్సవాల్లో ఆమె మాట్లాడారు. ప్రతి తల్లి తప్పకుండా తల్లిపాలను చిన్నారులకు పూర్తిస్థాయిలో అందించాలన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలకు పాల్పడితే పదేళ్ల జైలు, రూ.20 లక్షల వరకు జరిమానా ఉంటుందని అన్నారు. అనంతరం జగనన్న సంపూర్ణ పోషణ కిట్లను తల్లులకు అందజేశారు. కార్యక్రమంలో సిడిపిఒ మాధవి, స్థానిక సర్పంచ్ కామాడి గోవలక్ష్మి, పర్యవేక్షణాధికారి ఎం.సత్య నళిని, వైద్యురాలు శిరీష పాల్గొన్నారు.

వార్డుల్లో ఉప ఎన్నికకు నోటిఫికేషన్

ప్రజాశక్తి -కరప

మండలంలోని వివిధ పంచాయతీల్లో ఏర్పడిన వార్డుల ఖాళీలకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసినట్టు ఎంపిడిఒ కె.అప్పారావు తెలిపారు. గొడ్డటిపాలెం పంచాయతీలో ఆరో వార్డు, నడకుదురు ఏడో వార్డుకు ఉప ఎన్నికలు నిర్వహి ంచేందుకు నోటిఫికేషన్ జారీ చేసినట్టు తెలిపారు. ఈ నెల 10వ తేదీ నామినేషన్ దాఖలు చేయుటకు షెడ్యూల్ విడుదల చేసినట్టు తెలిపారు. 11వ తేదీ స్క్రూటినీ, 19న ఎన్నికల తేదీ ఖరారు చేశారని, అదే రోజున ఫలితాలు కూడా వెల్లడి స్తారని ఆయన తెలిపారు. పంచాయతీ విస్తరణ అధికారి ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రహదారి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - తాళ్లపూడి

ఎద్దేవంలో దళితుల శ్మశాన వాటిక రహదారి నిర్మాణానికి ఎంపిపి జొన్నకూటి పోసిరాజు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ నిధుల రూ.24 లక్షలతో ఈ రహదారి పనులను చేపడతున్నామన్నారు. సర్పంచ్ టి.వెంకట్రావు మాట్లాడుతూ ఈ నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేస్తామన్నారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఓటర్ల సర్వే వేగవంతానికి ఆదేశం

ప్రజాశక్తి - పెరవలి

మండలంలో చేపట్టిన ఓటర్ల సర్వేను వేగవంతం చేయాలని తహశీల్దార్ టి.రాజేశ్వరి సిబ్బందిని ఆదేశించారు. బిఎల్ఒలతో ఆదివారం ఆమె సమీక్ష చేశారు. ఇంటింటా ఓటర్ల సర్వేను ఈ నెల 21లోపు పూర్తి చేయాలన్నారు. ప్రజలు ప్రస్తుతం ఉన్న ఇంటి నెంబర్ ఆధారంగా ఓట్లు ఉండేలా బిఎల్ఒలు తగు జాగ్రత్త తీసుకోవాలన్నారు. సర్వేలో ఇలాంటివి గుర్తించి అన్నీ ఒకేబూత్ పరిధిలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-కొత్తపేట

అవిడి పంచాయతీ పరిధిలోని పుల్లెలవారిపేట, కుంచేవారిపేట గ్రామాల నందు జిల్లా పరిషత్ నిధులు సుమారు రూ.4లక్షలతో గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టారు ఆదివారం రోడ్డు నిర్మాణ పనులును నియోజకవర్గం వైసిపి సోషల్ మీడియా కో-కన్వీనర్, మండల సేవాదళ్ అధ్యక్షులు గూడపాటి ప్రవీణ్ కుమార్, స్థానిక సర్పంచ్ రెడ్డి చంటి పరిశీలించారు. నాణ్యతలో ప్రమాణాలు పాటిస్తూ పనులు చేయాలన్నారు.'

రూ.40 లక్షలతో సిసి రోడ్లు

ప్రజాశక్తి - మండపేట

మండలంలోని కేశవరం గ్రామంలో గ్రామ పంచాయతీ సాధారణ నిధులు రూ.40 లక్షల అంచనా వ్యయంతో నాలుగు సిసి రోడ్లు నిర్మిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ పెదపాటి సత్యనారాయణ మూర్తి తెలిపారు. దేవుడు తాళ్ళు ఏరియాలోని సాయిబాబు గుడి వద్ద నుంచి యోహాను చర్చ్, మార్కెట్ యార్డు, ఎస్సీకాలనీ, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సమీపంలోని సిసి రోడ్లనునిర్మిస్తున్నామన్నారు. స్థానిక ఎస్సి పేటలో తాగునీరుకు ఎద్దడి లేకుండా ఉండేందుకుగాను పాడైన బోరు చింతనే మరో కొత్త బోర్లు ఏర్పాటు చేశామన్నారు. అంతేకాకుండా ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు ఆధ్వర్యంలో గ్రామ అభివద్ధికి తమ వంతు కృషి చేస్తున్నామన్నారు.

నేడు 'గౌతమి'లో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

ప్రజాశక్తి-మండపేట


గౌతమి మున్సిపల్ హై స్కూల్ లో ప్రపంచ హీరోషిమా నాగసాకి దినోత్సవం సందర్భంగా సోమవారం వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు శోభావళి ఆదివారం తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో అణ్వాయుధాలతో నేటి ప్రపంచం, అణ్వాయుధాల నివారణ - పర్యావరణ సమతుల్యత అంశాలపై ఈ పోటీలు జరుగు తాయన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాల నుంచి పోటీకి జూనియర్స్ విభాగంలో 6,7,8 తరగ తుల నుంచి ఇద్దరు, సీనియర్స్ విభాగంలో 9,10 తరగతుల నుంచి ఇద్దరు పాల్గొనవచ్చునన్నారు. క్విజ్ కు స్కూల్ నుంచి ఒక టీమ్ ను మాత్రమేనని టీమ్‌కు ఇద్దరు మాత్రమే అనుమతించడం జరుగుతుందన్నారు. డ్రాయింగ్ పోటీలో పాల్గొనే వారికి వైట్ చార్ట్ మాత్రమే ఇవ్వడం జరుగుతుందని మిగతా అవసరమైన సామగ్రి ఎవరివి వారే తెచ్చుకోవాలన్నారు. పోటీ ప్రారంభమయ్యే అరగంట ముందు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.

ఐదేళ్లుగా వైద్యం కోసం ఎదురుచూపు

లివర్, స్ప్లీన్ అనారోగ్య సమస్యతో చిన్నారి సాత్విక్

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలోని వెంకటాయపాలెం గ్రామ శివారు గల చాకలి కాలనీలో ఉంటున్న జంపాకిరణ్ నాగలక్ష్మి దంపతులకు కవల కుమారులు సందీప్, సాత్విక్ ఉన్నారు. వీరలో సాత్విక్ ఐదేళ్లుగా లివర్, ప్లీహం సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నాడు. ఈ వ్యాధి సోకడంతో చిన్నారికి పొట్టంతా పెరిగిపోయి నిత్యం ఆయాసంతో సతమతం అవుతున్నాడు. దీంతో పాటుగా లివర్ కూడా పెరగడంతో చిన్నారి బాధ వర్ణనాతీతం. తమ కుమారుడిని బాగు చేసుకునేందుకు రామచంద్రపురం కాకినాడ మండపేటలో వైద్యుల వద్ద చూపించారు. అనంతరం హైదరాబాదులోని రెయిన్‌బో పిల్లల హాస్పిటల్‌లో చూపించారు. అన్ని రకాల పరీక్షలు చేయించుకునేందుకు రూ.లక్ష పైగా ఖర్చు అయింది. అక్కడ వైద్యులు చిన్నారికి ఆపరేషన్లు చేయాల్సిన అవసరం ఉందని రూ.కోటి వరకు ఖర్చు అవుతుందని చెప్పారు. దీంతో దిక్కుతోచనా స్థితిలో ఆ కుటుంబం హైదరాబాద్ నుంచి తిరిగి వెంకటయ్య పాలెం చేరుకుంది. తాటి ఆకులు ఇల్లు తప్ప ఏ విధమైన ఆస్తులు కిరణ్‌కు లేవు. తమ కుమారుడు సాత్విక్‌కు రూ.కోటితో వైద్యం చేసే స్థోమత లేక కన్నీరు మున్నీరు అవుతున్నారు. తమ చిన్నారికి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించాలని, దాతలు ఆపన్న హస్తం అందించాలని కిరణ్ కుటుంబ సభ్యులకు కోరుతున్నారు. దాతలు ఎవరైనా ఉంటే 9505655532 నెంబర్‌ను సంప్రదించాలని వారు కోరుతున్నారు.



తల్లిదండ్రులతో చిన్నారి సాత్విక్

యానాం వార్తలు



బీచ్ వద్ద సందర్శకుల సందడి

రివర్ బీచ్‌కు పోటెత్తిన సందర్శకులు

ప్రజాశక్తి - యానాం

యానాం రివర్ బీచ్ సందర్శకులతో పోటెత్తింది. ఆదివారం కావడంతో కుటుంబ సభ్యులతో ఇతర ప్రాంతాల నుంచి బీచ్‌ను తిలకించేందుకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వరదలు పూర్తిగా తగ్గుముఖం పట్టడంతో సందర్శకులు బోట్ షికారు చేస్తున్నారు. బీచ్ మార్గంలో కొంతమేర ట్రాఫిక్ నిలిచిపోయింది. గోదావరి వైపు కార్లు, బైకులు పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్ నిలిచిపోతుందని సందర్శకులు అంటున్నారు. ఫుట్‌పాత్ వద్ద వరదల సమయంలో చేరిన బంక మట్టిని తొలగించాలని కోరుతున్నారు.

ఉద్యోగాల భర్తీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి అగ్నిమాపకశాఖలో ఉద్యోగాల భర్తీ కోసం తొలిసారిగా మహిళా అభ్యర్థులకు 33 శాతం రిజర్వేషన్లు తొలిసారిగా దక్షిణ భారతదేశంలో అమలు చేస్తున్నట్లు సివిల్ సప్లయిస్ మినిస్టర్ జె,.సాయి శరవనన్ తెలిపారు. మొత్తం 75 పోస్టుల్లో రెండు ఆఫీసర్స్, 19 పోస్టులను మహిళలకు కేటాయించామన్నారు.



మంత్రి రాజాను పరామర్శిస్తున్న ముద్రగడ పద్మనాభం

మంత్రి రాజాకు ముద్రగడ పరామర్శ

ప్రజాశక్తి-కోటనందూరు

ఆర్ అండ్ బి శాఖ మంత్రి దాడిశెట్టి రాజాను ఆదివారం కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం పరామర్శించారు. మంత్రి మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

హిరోషిమా ఘటన మానవాళికి మచ్చ

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

హిరోషిమా నగరంపై 1945 ఆగస్టు 6న అణుబాంబు వేయడంతో మానవాళి చరిత్రలో యుద్ధోన్మాదుల దురహంకారానికి దుర్దిన రోజు అని ఆర్మీ విశ్రాంత ఉద్యోగి ఎస్.శ్రీనగేష్ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో హిరోషిమా డే సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రెండవ ప్రపంచ యుద్ధం చివరి దశలో అమెరికా జపాన్ నగరమైన హిరోషిమాపై 1945 ఆగస్టు 6న అణుబాంబు వేయడంతో లక్ష 29 వేల మంది ప్రాణం కోల్పోగా, వేలాదిమంది క్షతగాత్రులు అయ్యారని అన్నారు. ఆ బాంబు దాడిలో మరణించిన వారి జ్ఞాపకార్థం ఆగస్టు 6న హిరోషిమా దుర్ఘటన దినంగా జరుపుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, చింతపల్లి సుబ్బారావు, రాజా తదితరులు పాల్గొన్నారు.



సాయం అందిస్తున్న స్నేహితులు

స్నేహితురాలి కుటుంబానికి సాయం

ప్రజాశక్తి -కరప

స్నేహితుల దినోత్సవం సందర్భంగా తోటి స్నేహితురాలి కుటుంబానికి అండగా ఆదివారం ఆర్థిక సహాయం అందించారు. కరప గ్రామానికి చెందిన పోలిశెట్టి త్రివేణి భర్త రాంబాబు కొంతకాలంగా కిడ్నీ సంబంధించిన వ్యాధితో బాధ పడుతున్నాడు. వీరు ఆర్థికంగా ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం తెలిసిన గురజానపల్లి జెడ్‌పి పాఠశాల 2002 బ్యాచ్ స్నేహితుల బందం ఆదివారం త్రివేణికి రూ.30 వేల ఆర్థిక సాయం అందించారు. తమ పరిస్థితిని స్నేహితులకు తెలిపిన మాజీ సర్పంచ్ తాతీలు, నగదు సాయం అందించిన తోటి స్నేహితులందరికీ పోలిశెట్టి రాంబాబు, త్రివేణి దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జొన్నలగడ్డ రాజు, పబ్బినీడి వెంకటాచలం, పోలిశెట్టి తాతీలు ఉన్నారు.